RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 292 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

శుక్రవారం 28 జూన్ 2024

# ఏదైనా సాధించాలనుకునే వారికి రామోజీరావు జీవితం ఆదర్శం.!



**-రామోజీరావు సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.**



-అమరావతి నిర్మాణానికి రూ.10 కోట్ల విరాళం అందించిన రామోజీ కుటుంబ సభ్యులు.

-విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధుడు.

-వేధింపులకు రాజీపడని మీడియా శిఖరం రామోజీ.

- రామోజీకి భారతరత్న ఇవ్వాలి

-వేధింపులకు, బెదిరింపులకు భయపడకుండా మీడియాను నడిపారు.

-అమరావతిలో ఒక రహదారికి రామోజీ మార్గం అని, విశాఖలో చిత్రనగరికి రామోజీ పేరు పెడతాం.

మిగతా 2లో

ఆంధ్ర ప్రగతి కానూరు/అమరావతి జూన్ 27:

వ్యాపార రంగంలోనూ ప్రజాహితాన్ని చూసిన ఏకైక వ్యక్తి రామోజీరావు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. సమాజం కోసం ఆలోచించి వ్యాపార, సినీ, సేవా, పత్రికారంగంలో రామోజీరావు తనకుతానే సాటిగా నిలిచారన్నారు. విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధులు రామోజీరావు అని అన్నారు. కానురులోని అనుమోలు గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి సీఎం చంద్రబాబు గురువారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామోజీరావు ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

## పోలీసులు రాజకీయాలు చేయాలంటే.. ఖద్దరు చొక్కా వేసుకోవాల్సిందే.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 27:
ప్రతీకార రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు ఏపీ హోంమంత్రి అనిత.రెడ్ బుక్ కక్ష సాధింపు చర్య కాదని, సరిగ్గా పనిచేయని అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అమరావతిలో మీడియాతో మాట్లాడిన అనిత.. తాము ప్రతీకారం తీర్చుకోవాలంటే ఎంతోమందిని అరెస్టు చేయవచ్చని తెలిపారు.
పోలీసులు రాజకీయాలు చేయవద్దని%ॐ%.ఖాకీ చొక్కాలు వేసుకున్న వాళ్లు రాజకీయాలు చేయాలంటే ఖద్దరు చొక్కా వేసుకోవాలని చెప్పారు. ఏపీకి పోలీస్ అకాడమీ, గ్రే హౌండ్స్ అకాడమీ లేదని అనిత చెప్పారు. వాటి కోసం కేంద్ర సర్కారు నిధులు పంపినప్పటికీ వాటిని వినియోగించలేదని తెలిపారు.
గత ఐదేళ్లుగా కానిస్టేబుల్, హోమ్ గార్డుల నియామకాలు లేవని %ॐ%చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు పని చేయట్లేదని తెలిపారు. మహిళల అదృశ్య కేసులు పెరిగాయని చెప్పారు.

# ఏపీ కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్ల కన్ను..!

**-కోట్ల రూపాయల ఆదాయం తెచ్చే ప్రభుత్వ మద్యం షాపులు కాదని ప్రైవేట్ పరానికి అసలు ఒప్పుకుంటారా.?**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 27:
ఏపీ కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ ్లగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది.ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేవపెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల



రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డారు.

మిగతా 4లో

## ఎమ్మెల్సీలుగా వర్మ, ఇక్బాల్ పేర్లు ఖరారు.?



ఆంధ్ర ప్రదేశ్ అమరావతి జూన్ 27:
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు టీడీపీ అభ్యర్థులుగా ఎస్వీఎస్ఎన్ వర్మ, మహమ్మద్ ఇక్బాల్ పేర్లు ఖరారైనట్లు తెలుస్తోంది. పిఠాపురంలో పవన్ కోసం వర్మ తన సీటును త్యాగం చేయడంతో పాటు భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వర్మకు ఎమ్మెల్సీలతో పాటు మిగిలి ఉన్న మంత్రి పదవి కూడా ఇవ్వనున్నట్లు సమాచారం. హిందూపురంలో బాలకృష్ణ గెలుపు కోసం కృషి చేసిన ఇక్బాల్‌కు సీటు ఖరారైనట్లు తెలుస్తోంది. త్వరలోనే వీరి పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశముంది.

## సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీ కాలం పొడిగింపు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 27:
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూలై 1వ తేదీ నుంచి 2024 డిసెంబరు 31 వరకూ ఆయన సర్వీసును పొడిగిస్తున్నట్లుగా కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు సీఎస్ నీరబ్ కుమార్ సర్వీసును పొడిగిస్తున్నట్లుగా డీవోపీటీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. వాస్తవానికి ఆయన జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ



చేయాల్సి ఉంది. సర్వీసు పొడిగింపు ఉత్తర్వులతో మరో ఆరు నెలల పాటు ఆయన సీఎస్?గా కొనసాగనున్నారు.



## ఏపీకి మహేష్ చంద్రా లడ్డా రాక.. వైసిపి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకైనా.?

2లో

## వైసీపీ ప్రభుత్వం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా వేదనకు గురి చేసింది.!

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.**

-పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు కూడా చెల్లించలేదా.?

- ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఆందోళన కలిగిస్తోంది.

-బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లకు పనులు ఎలా అప్పగించారు?.

- అలాంటి కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ మేరకు చెల్లించారో నివేదిక ఇవ్వండి.

- గ్రామాలవారీగా చేపట్టిన పనుల వివరాలు స్థానిక ప్రజలకు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలి.



# ఏదైనా సాధించాలనుకునే వారికి రామోజీరావు జీవితం ఆదర్శం.!

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఈ సమాజానికి ఎంతో మేలు చేసిన రామోజీరావుకు ఏ విధంగా కృతజ్ఞత చెప్పగలుగుతామనడానికి నివాళులర్పించడమే మార్గం. ఆయనలోని స్ఫూర్తిని మనమంతా గుర్తుపెట్టుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన వ్యక్తిగా ఏ విధంగా ఎదుగుతారనడానికి రామోజీ ఒక ఉదాహరణ. ఒకే ఒక ఎన్టీఆర్ ఉంటారు...ఒకే ఒక రామోజీరావు ఉంటారు. ఆ ఇద్దరినీ జీవితంలో ఎవరూ అధికమించలేరు. రామోజీ అసాధారాణ శక్తి...వ్యక్తి కాదు..ఒక వ్యవస్థ. రామోజీరావు వ్యవస్థలను నిర్మించారు. ఆయన ఏ రంగాన్ని తీసుకున్నా నెంబర్-1గా నిలబెట్టారు. ఏం చేపట్టినా ఉన్నతస్థాయిలో ఆలోచించారు. పద్ధతి ప్రకారం నిజాయితీగా పని చేశారు. ప్రజాస్వామ్యం కోసం యోధునిలా పోరాటం చేశారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. కేంద్రం కూడా పద్మవిభూషణ్ ఇచ్చి గౌరవించింది. రామోజీ సమాజానికి చేసిన సేవకు ఆ అవార్డులు వచ్చాయి." అని సీఎం చంద్రబాబు అన్నారు.

"1962లో మార్గదర్శి చిట్ ఫండ్ స్థాపించారు. అంతకముందు...తర్వాత అనేక చిట్ ఫండ్ సంస్థలు వచ్చాయి...కానీ మార్గదర్శి నేటికీ మార్గదర్శిగానే ఉంది. గత ప్రభుత్వాలు మార్గదర్శిపై ఎన్ని కుట్రలు చేసినా ఆ సంస్థపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టలేకపోయారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మార్గదర్శిలో పెట్టుబడి పెట్టిన వారు ఆయనతో ఉన్నారంటే అది రామోజీ పట్ల ఉన్న విఖ్వాసం, విశ్వసనీయత. 1969లో అన్నదాత మ్యాగ్ జైన్ తెచ్చి రైతులకు ఎనలేసి సేవలు చేశారు. 1974 ఆగస్టు 10న ఈనాడు దినపత్రికను విశాఖలో స్థాపించారు. 5 దశాబ్దాలుగా ఈనాడు పత్రిక ప్రజాచైతన్యం కోసం పని చేస్తోంది. 22 జిల్లా ఎడిషన్లు ప్రవేశపెట్టి వినూత్నమైన ఆలోచనతో ప్రజాసమస్యలను ఎండగట్టారు. రాజకీయాల్లో ఉన్న మేము ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపైన పోరాటం చేస్తాం...అధికారంలో ఉంటే సమస్యలు పరిష్కారం చేస్తాం. కానీ రామోజీ పత్రికా రంగంలో ఉండి ప్రజాసమస్యలుపై నిరంతరం పోరాడారు. 40 ఏళ్లుగా ఈనాడు నెంబర్-1గా ఉందంటే దాని వెనక రామోజీ కార్యదీక్షత, కృషి ఉన్నాయి. కొన్ని వందల మంది జర్నలిస్టులను, నటీనటులను, గాయకులను, కళాకారులను తయారు చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఒకేసారి 7 ఛానెల్స్ పెట్టి జయప్రదం చేశారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

"హైదరాబాద్ వెళ్లిన ఎవరైనా రామోజీ ఫిల్మ్ సిటీ చూడకుండా తిరిగొచ్చే పరిస్థితి లేదంటే అందులో ఆయన పడ్డ కష్టం ఉంది. విపత్తులు వచ్చినప్పుడు సేవాభావంతో రామోజీ ముందుకెళ్లారు. తుఫాన్లు వస్తే మన తెలుగురాష్ట్రాలైనా, ఇతర రాష్ట్రాలైనా సేవలందించారు. పెదపారుపూడి, తెలంగాణలోని నాగన్ పల్లి గ్రామాలను దత్తత తీసుకుని రూ.25 కోట్లతో అభివృద్ధి చేశారు. కోవిడ్ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.20 కోట్లు ఖర్చు చేసి ప్రజలకు సేవలందించారు. 40 ఏళ్లుగా నేను రామోజీని దగ్గరుండి చూశాను...ఆయనలో భయం లేదు. పోరాటం ఆయన జీవితంలో భాగం. ఏ విషయంలోనైనా రాజీలేకుండా పోరాటం చేశారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ నెంబర్-1గా ఎలా ఉంటారో...తెలుగువారికి సేవలందించిన వ్యక్తిగా రామోజీని కూడా తెలుగు జాతి శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

"ఈ రోజుల్లో రేటింగ్ లు కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వద్దకెళ్లి పనులు చేసుకుంటున్నారు. నాకు ఒక పని చెయ్యి, చెప్పిన వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వు, మంత్రి పదవి ఇవ్వు అని అడగలేదంటే అదీ రామోజీ నీతినిజాయితీ. ప్రజాస్వామ్యం అపహాస్యం అయినప్పుడు తన వంతుగా వచ్చి పోరాడారు. చాలా మంది పదువులుంటేనే సేవ చేస్తామనుంకుంటారు..కానీ రామోజీ తనకు కావాల్సింది పదవులు కాదు ప్రజా చైతన్యంతో ప్రజలకు మేలైన సేవలందిస్తానని నిరూపించారు. 1982 వరకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదు...ప్రత్నామ్నాయం కోసం ఆలోచించి పార్టీ పెట్టిన 9 నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారంటే అందులో ప్రముఖ పాత్ర రామోజీరావుది ఉంది. ఆగస్టు సంక్షోభం వస్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం రాజీలేని పోరాటం చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు స్వేచ్ఛ ఉంటుంది. ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా రంగం ప్రజాస్వామ్యానికి పిల్లర్ లాగా ఉంటుంది. ఈనాడు పత్రికలో వార్తకు ఒకసారి ఉల్లంఘన కింద నోటీసులు ఇస్తే సుప్రీంకోర్టులో కూడా పోరాడి నిలబడ్డారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

"మార్గదర్శిపైనా అనేక కేసులు పెట్టారు...ఆయన్ను రకరకాలుగా హింసించారు. నేను ప్రజల కోసం పోరాడుతున్నా...సంపాదించిన ఆస్తులన్నీ పోయినా పర్వాలేదని రాజీపడకుండా పోరాడారు. 86 ఏళ్ల వయుసులో బెడ్ పై ఉన్నా ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్నారు. నేను ఆయన్ను చూసి నేర్చుకునేది ఒకటే...వినూత్నంగా సైబరాబాద్ నిర్మించి అభివృద్ధి చేశాను. హైదరాబాద్ అభివృద్ధిలో రామోజీ స్ఫూర్తి, ఆలోచనలు ఉన్నాయి. విభజన అనంతరం ఏపీ రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని నేను ఆలోచిస్తే ఎంతో పరిశోధన చేసి అమరావతి పేరు పెట్టాలని నాకు సూచించారు. ప్రపంచమంతా అమరావతి అని మారుమోగింది. నూటికి నూరు శాతం ప్రజలు ఆమోదించిన నగరం అమరావతి. గత 5 ఏళ్లు అమరావతి ఇబ్బంది పడినా...మళ్లీ అమరావతి దశ దిశ మారుతుంది...తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుంది. రామోజీ ఎవరినీ ఆయన వద్దకు పిలవరు...తన వద్దకు ఎవరైనా రావాలని కోరుకోరు. వస్తే గౌరవంగా మాట్లాడి...ఉన్నది ఉన్నట్లు చెప్తారు. కొన్ని పత్రికలు ఉన్నాయి...వేరే పార్టీలకు సంబంధించిన వార్తలు ప్రచురించవు...కానీ రామోజీరావు మాత్రం ప్రతి పార్టీకి, నాయకుడి సంఖ్యాబలాన్ని బట్టి ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన అభిప్రాయాలను ఎడిటోరియల్ పేజీలో మాత్రమే రాశారు. నా పాలనపైనా ఎన్నో వార్తలు రాశారు. కానీ ఆయన ఒకే మాట అన్నారు...నేను పత్రికా రంగంలో ఉన్నాను...నన్ను ఎన్నిసార్లు కలిసినా నా స్వేచ్ఛకు భంగం కలగకూడదు..మిమ్మల్ని నేను ఏమీ అడగను...నన్ను మీరు ఏమీ అడగొద్దు అని చెప్పి విలువల కోసం బతికారు. పని చేస్తూ కూడా చనిపోవాలని కోరుకున్నారు. నిరంతరం పని చేయాలన్నది ఆయన ఆలోచన. ఈ ఆలోచన కొంత మంది మాత్రమే చేయగలుగుతారు. చనిపోయినప్పుడు కూడా ఎక్కడ అంత్యక్రియలు చేయాలో ముందుగానే నిర్ణయించుకున్నారు." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

"తెలుగు భాష అంటే రామోజీకి ఎనలేని అభిమానం...తెలుగుజాతి అంటే ఎనలేని అప్యాయత. తెలుగు జాతి, మనదేశం ఎప్పుడూ బాగుండాలని, విలువలతో కూడిన సమాజం ఉండాలని రామోజీ కోరుకున్నారు. తెలుగు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా...రామోజీ వారసత్వం కొనసాగించాలి. కిరణ్, వారి కుటుంబ సభ్యులను కూడా కోరుతున్నా...రామోజీ, ఆయన స్థాపించిన వ్యవస్థ 10 కోట్ల మంది ప్రజల ఆస్తి. రామోజీ స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించాలి. తెలుగుజాతిలో ఆయన స్ఫూర్తి ఉండాలి. ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని మనమంతా ఎప్పటి నుండో అడుగుతున్నాం...రామోజీరావుకు కూడా భారతరత్న అడగడం మనందరి బాధ్యత. ఎన్టీఆర్, రామోజీరావు ఇద్దరూ ఇద్దరే." అని సీఎం చంద్రబాబు అన్నారు.

"అమరావతి...రాజధానికి ఆ పేరు పెట్టాలని నాకు సలహా ఇచ్చారు. అందుకే ఆయన గుర్తుండేలా అమరావతిలో రామోజీ విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాజధానిలో ఏదైనా ఒక రహదారికి రామోజీరావు మార్గం అని పేరు పెడతాం. విశాఖలో ఆయన జీవితాన్ని ప్రారంభించి, పేపరు స్థాపించినందున చిత్రనగరికి రామోజీ చిత్రనగరిగా పేరు పెడతాం. ఎంతోమంది పుడతారు..చనిపోతారు..కొంతమంది మాత్రమే చరిత్రలో నిలుస్తారు. రామోజీరావు లాంటి వారే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఆయన సంస్మరణ సభ నిర్వహించడం నా అదృష్టం. రామోజీరావుకు తగిన గుర్తింపు ఇస్తాం. రామోజీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## ఏపీకి మహేష్ చంద్రాలడ్డా రాక.. వైసిపి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకైనా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 27: ఏపీ సర్వీస్‌లోకి సీనియర్ ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డా రాబోతున్నారు. ప్రస్తుతం ఆయన సీఆర్పీఎఫ్ ఐజీగా ఉన్నారు. 1998 ఏపీ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారాయన.ఐపీఎస్ లడ్డాను రాష్ట్ర సర్వీస్‌లోకి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండురోజుల కిందట కేంద్రానికి లేఖ రాశారు. వెంటనే ఆయనను ఏపీ సర్వీసులకు పంపుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డాను ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నియమిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. నిజాయితీ గల అధికారిగా లడ్డాకు మంచి పేరు ఉంది. లా అండ్ ఆర్డర్‌లో ఆయన కాంప్రమైజ్ కారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు అనే పేరు కూడా ఆయన సొంతం. లడ్డా సేవలు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.2019లో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడి కత్తి ఘటన జరిగింది. ఆ సమయం లో విశాఖ సిటీ పోలీసు కమిషనర్‌గా ఉన్నారు. ఆ తర్వాత విశాఖ నుంచి నేరుగా సెంట్రల్ సర్వీసులకు వెళ్లారు. ఇప్పుడు ఆయనను కేంద్రం నుంచి ఏపీకి తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు.రాజస్థాన్‌కు చెందిన మహేష్‌చంద్ర లడ్డా ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఆ తర్వాత 1998 ఏపీ బ్యాచ్‌కు చెందిన ఆయన, విశాఖలో ఏఎస్పీగా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత ప్రకాశం, గుంటూరు, నిజామాబాద్ జిల్లాలకు ఎస్పీగా పని చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డాపై నక్సల్స్ దాడి జరిగింది. ఆ ఘటనలో తృటిలో తప్పించుకున్నారు.గుంటూరు ఎస్పీగా ఉన్న సమయంలో రౌడీయిజంపై ఉక్కుపాదం మోపడమేకాదు, క్లబ్‌లపై దాడులు చేశారు. ఆ తర్వాత విజయవాడ డిప్యూటీ కమిషనర్‌గా పని చేసిన అనుభవం ఆయన సొంతం. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆయనను ఏరి కోరి తీసుకొస్తున్నారు. ఆయనకు కీలక పదవి అప్పగించే అవకాశమున్నట్లు సమాచారం.

## పెద్దిరెడ్డి ఇలాకలో.. చేజారుతున్న వైసీపీ.!



ఆంధ్రప్రదేశ్ అమరావతి జూన్ 27 : వైఎస్ఆర్సీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చక్రం తిప్పిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి.ఆయన పుంగనూరులో చాలా స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ అధికారం కోల్పోవడంతో ఇప్పుడు పుంగనూరు వైసీపీ కార్యకర్తలు, నేతలు టీడీపీలో చేరిపోతున్నారు. పెద్దిరెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన పుంగనూరు మున్సిపల్ ఛైర్మన్ అలీమ్బాషాతోపాటు 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీలో చేరిపోయారు. పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ చల్లా బాబు ఆధ్వర్యంలో వీరంతా టీడీపీ కండువాలు కప్పుకున్నారు. మొత్తం 31 మంది సభ్యులు ఉన్న మున్సిపాలిటీలో 25 మందికి పైగా కౌన్సిలర్లు టీడీపీలో చేరికకు రంగం సిద్ధం అయినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.

పుంగనూరు నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చుకున్నారు. ప్రత్యర్థి నేత ఎవరైనా సరే దాడులకు గురవ్వాల్సిందే. 2019లో టీడీపీ తరపున పోటీ చేసిన అనీషా రెడ్డి వేధింపులను భరించలేక కన్నీరు పెట్టుకుని రాజకీయాలకు దూరమయ్యారు. ఆ తర్వాత చల్లా రామచంద్రారెడ్డి ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకుని టీడీపీ కోసం పని చేశారు. ఆయన ఎన్నో సార్లు దాడులకు గురయ్యారు. అలాగే భారత చైతన్య యువజన పార్టీ పెట్టుకున్న మరో నేత బోడె రామచంద్రయాదవ్ పైనా అనేక సార్లు దాడులు జరిగాయి. ఇక చంద్రబాబుపై అంగళ్లు వద్ద రాళ్ల దాడి జరిగిన తర్వాత పుంగనూరులోకి వచ్చే క్రమంలో ఆయనపై మరోసారి దాడి చేశారు. ఇలాంటి దాడులతో పుంగనూరులో మరొకరు అడుగు పెట్టకుండా చూసుకునేవారన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నికల తర్వాత సీన్ మారిపోయింది. ఆయన పుంగనూరులో అడుగు పెట్టలేకపోతున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పుంగనూరు వచ్చేందుకు ప్రయత్నించారు. విషయం తెలిసి టీడీపీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు పుంగనూరులో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉండటంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన టూర్ ను వాయిదా వేసుకున్నారు. ఇప్పటి వరకూ ఆయన పుంగనూరులో అడుగు పెట్టలేకపోయారు. మరో వైపు ఆయనకు ముఖ్య అనుచరులుగా ఉన్న వారు పార్టీ మారిపోతున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం .... టీడీపీ ఖాతాలోకి వెళ్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. తాను, తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన అందరిపై దాడులు చేయడం.. పుంగనూరులోకి రాకుండా చేయడంతో ఇప్పుడు ఆ పార్టీ నేతలు అదే చేస్తున్నారు. టీడీపీ నేతలపై గత ఐదేళ్ల కాలంలో చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కవని.. అన్నింటికి లెక్క తీస్తామని అంటున్నారు. పెద్దిరెడ్డి కూడా వైసీపీ క్యాడర్ ను కాపాడలేని స్థితిలో ఉండటంతో ఎక్కువ మంది పార్టీ మారిపోతున్నారు.

## వైసీపీ ప్రభుత్వం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా వేదనకు గురి చేసింది.!

### - ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్ 27 : డేటా ఎంట్రీ ఆపరేటర్లు లాంటి చిరుద్యోగులకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం మూలంగా ఆ చిన్నపాటి ఉద్యోగుల కుటుంబాలు వేదనతో ఉన్నాయి.. ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కచ్చితంగా ప్రతి శాఖలో గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలు, నిధుల మళ్లింపుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్ష నిర్వహించారు.

సమీక్ష సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రివర్యులు బయలుదేరగా క్యాంపు కార్యాలయం వెలుపల వేచి ఉన్నవారిని చూసి వాహనం నిలిపారు. పి.ఆర్. ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పని చేస్తున్న మహిళలు తమకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు రావలసిన జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. ఈ విధంగా బాధపడుతున్నవారు 129మంది ఉన్నామని, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల ఆరోగ్య ఖర్చులకు కూడా ఇబ్బందులుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'శాఖాపరమైన సమీక్షలు మొదలుపెట్టి, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగంపై నివేదికలు పరిశీలిస్తున్నాము. కచ్చితంగా ఈ అంశాన్ని చర్చిస్తాము' అన్నారు. సమీక్ష సమావేశంలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగం మొదలుపెట్టిన రోడ్లు, వంతెనల పనులు, వాటికి కేంద్రం నుంచి వచ్చిన నిధులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బంక్ (ఏఐఐబీ) నుంచి సమీకరించిన రుణం.. వాటి వినియోగంపై కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా కేంద్రం అమలు చేసే పి.ఎం.జి.ఎస్.వై., ఆర్.సి.పి.డబ్ల్యూ.ఈ., ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాల ద్వారా వచ్చిన నిధులు ఏ మేరకు వినియోగించారో



చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు, అందుకు కారణాలను తెలిపే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారులు పాడైపోయిన తీరుపై చర్చించారు. ఏ మేరకు దెబ్బ తిన్నాయో, ఎంత కాలం నుంచి మరమ్మతులు చేయడం లేదో చెబుతూ, రోడ్ల కోసం కేటాయించిన నిధులను ఏం చేశారో తెలుపుతూ నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏఐఐబీ నుంచి వచ్చిన రుణాన్ని వినియోగించుకోవడంలోనూ గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారులు వేస్తే ఆ మొత్తాన్ని రీ ఎంబర్స్ చేస్తామని ఏఐఐబీ చెప్పిందని తెలిసి ఉప ముఖ్యమంత్రివర్యులు ఆశ్చర్యపోయారు.

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. బ్లాక్ లిస్టులో ఉన్నవారికి ఏ విధంగా పనులు అప్పగిస్తున్నారు, ఆ జాబితాలో ఉన్నవారికి బిల్లులు చెల్లింపులు ఎలా చేశారో తెలుపుతూ వివరాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలనకు క్వాలిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ నిధులతో ఏ ప్రాంతంలో ఏ పని చేస్తున్నామో, అందుకు సంబంధించి అనుసరించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, బడ్జెట్ వివరాలు ప్రజలకు తెలియచేలా బోర్డులు పెట్టాలనే నిబంధన ఉన్నా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. కచ్చితంగా ఆ బోర్డులు ఏర్పాటు చేయాలని, శాఖ చేసే పనుల వివరాలు స్థానికులకు తెలియచేయాల"ని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.ఆర్. అండ్ ఆర్.డి. ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆ శాఖ ఈ.ఎన్.సీ. బాలు నాయక్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 28 జూన్ 2024

# ఉపాధి హామీ హులక్కేనా..?

**నూతన పనులకు మోక్షం లభించేనా....?**

**రైతులకు పంట కాలువలు చేయకపోవడంతో అవస్థలు..?**

**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జూన్ 27:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వలసల నివారణకు,ఎన్నో పేద, మధ్యతరగతి కుటుంబాలకు, ఉపాధిని కల్పించి పట్టణం పెట్టేది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం సాగుకు ముందుగా పంట కాలువలను ఉపాధి పనులు చేయడం వల్ల వ్యవసాయ సాగు కు తోడుగా రైతులకు అండగా ఉపాధి పనులు ఆదుకునేవి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి కుటుంబానికి 100 కూలీలు ఉండేలా పనులు జరిగేవి. కానీ ఈ సంవత్సరం నూతన పనులు మంజూరు కాకపోవడంతో నంద్యాల జిల్లాలోని చాలా మండలాల్లో అసలు ఉపాధి పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు. కొన్ని మండలాలలో అరకొరగా మంజూరైన పనులు, పాత పనులను మాత్రమే కొన్ని రోజులు పెట్టి క్లోజ్ చేశారు. ఇక అప్పటినుండి ఉపాధి పనులు లేకపోవడంతో ఉపాధి కూలీల జీవనం కష్టతరమైంది. అంతే కాకుండా రైతులకు వంటకాలువలు చేయకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. ఉపాధి పనుల ద్వారా వంటకాలు చేయడంతో వేలాది రూపాయల ఖర్చు మిగలడమే కాకుండా వ్యవసాయానికి లాభసాటిగా ఉండేది. ప్రస్తుతం పనులు






మంజూరు కాకపోవడంతో అటు ఉపాధి కూలీలకు ఉపాధి లేక ఇటు రైతులకు పంట కాలువలు చేయకపోవడంతో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. నంద్యాల జిల్లా కలెక్టర్ కనికరించి నూతన పనులను మంజూరు చేస్తే గాని ఈ సమస్య గట్టెక్కదు. నూతన పనులు మంజూరు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# రెవెన్యూ అధికారులు స్పందించి బాధిత వృద్ధ మహిళలకు తక్షణమే న్యాయం చేయాలి.

**-యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక డిమాండు.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 27:
రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల గత రెండు సంవత్సరాలుగా తహశీల్దార్ కార్యాలయం, కలెక్టరు కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయిన వృద్ధ మహిళలకు తక్షణమే న్యాయం చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ, జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ లు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే,కర్నూలు మండలం నూతనపల్లె గ్రామ పొలిమేరలో సర్వే నెంబరు 188/2 లో 2 ఎకరాల 50 సెంట్ల వ్యవసాయ భూమిని సుమారు 40 సంవత్సరాల క్రితం బజారన్న %ం/శీ% పాపన్న కొనుగోలు చేశాడు. బజారన్నకు కుమారులు లేరు, సరోజమ్మ , సరస్వతమ్మ , చిట్టెమ్మ ముగ్గురు కూతురులు. బజారన్న తన 02.50 ఎకరాల భూమిని ముగ్గురు కూతుర్లకు పసుపు కుంకుమ క్రింద వ్రాసి ఇవ్వడం జరిగింది. కూతురులు తమ ఊరు ప్రక్కన వున్న కొత్తూరు గ్రామానికి చెందిన గొల్ల జయమ్మ అను మహిళకు భూమిని గుత్తకు ఇచ్చారు. గుత్త డబ్బులు సరిగ్గా చెల్లించలేని గొల్ల జయమ్మ ను చేను చేసుకోవద్దని సరోజమ్మ వాళ్ళు చెప్పడంతో జయమ్మ ,ఆమె ఇద్దరు కుమారులు కలిసి భూమిని ఎలాగైనా ఆక్రమించుకోవాలనే



దురుద్దేశంతో భూమి మీదకు నిజమైన యజమానులు అయిన సరోజమ్మ సరస్వతమ్మ చిట్టెమ్మలను రానీయకుండా దౌర్జన్యం చేసి వారిపై దాడి చేశారు. భూమిపైకి వస్తే చంపి ఇక్కడే పాతర వేస్తాం అంటూ కొడవళ్ళతో బెదిరిస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. దీనిపై సరోజమ్మ, సరస్వతమ్మ, చిట్టెమ్మ లు కలిసి తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే,జయమ్మను ఆమె కొడుకులను పిలిపించి భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఏమైనా ఉంటే చూపించమని పోలీసులు అడిగితే జయమ్మ ఏలాంటి డాక్యుమెంట్లు చూపించలేదు.సరోజమ్మ వాళ్ళకు అడంగల్, వన్ బి, పాసుపుస్తకాలు, రైతు భరోసా క్రింద ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు మరియు బ్యాంకులో లోను తీసుకున్న ఆధారాలు అన్నీ వారికే వున్నాయి కాబట్టి జయమ్మ , ఆమె ఇద్దరు కొడుకులను భూమిపైకి వెళ్ళవద్దని పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినా కూడా జయమ్మ వినిపించుకోకుండా బాధిత మహిళలు సరోజమ్మ , సరస్వతమ్మ , చిట్టమ్మలను భూమి మీదికి రానీయకుండా దౌర్జన్యం చేస్తునే వుంది. గొల్ల జయమ్మ అతని ఇద్దరు కుమారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధిత మహిళలకు చెందిన భూమిపైకి జయమ్మ వాళ్ళు రాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టి వృద్ధ మహిళలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో స్థానిక కర్నూలు మండల రూరల్ తహశిల్దారు కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని ఆమె తెలిపారు.

# వందేమాతరం గీతం రచయిత బంకించంద్ర ఛటర్జీ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**

**జూన్ 27 వందేమాతరం గీతం రచయిత శ్రీబంకించంద్ర ఛటర్జీ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం,వాతావరణ కాలుష్యం పై అవగాహన సదస్సు**

ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 27:
డోన్ పట్టణంలో యన్ యన్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో
స్కూల్ హెచ్ ఎం డాక్టర్ టి. సురేష్ బాబు అధ్యక్షతన జూన్ 27 న శ్రీ వందేమాతరం గీతం రచించిన శ్రీ బంకించంద్ర ఛటర్జి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఎల్. సునీతా దేవి, ఏ. శారదాదేవి, రత్నమ్మ, ఏ.శివశంకర్, పి రాంప్రసాద్, ఈ. లక్ష్మీ నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ ఎం డాక్టర్ టి. సురేష్ బాబు,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని స్కూల్ హెచ్ ఎం డాక్టర్ టి. సురేష్ బాబు ,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.
శ్రీ బంకించంద్ర ఛటర్జీ 27 జూన్, 1838 న







జన్మించారు.ఈయన పేరు శ్రీ బంకించంద్ర ఛటోపాధ్యాయ్. బ్రిటిష్ వారు పలకలేక 'ఛటర్జీ' అని పిలువసాగారు. బ్రిటిష్ వారిని అనుకరిస్తూ ప్రపంచంకూడా 'ఛటర్జీ' అని పిలవడం ప్రారంభించింది. ఇతను బెంగాలీ కవి, వ్యాసరచయిత మరియు సంపాదకుడు. ఇతని రచన వందేమాతరం ఇతనికి మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇతను వ్రాసిన ఆనంద్ మఠ్ అనే నవలనుండి ఈ గీతాన్ని సంగ్రహించారు. ఈ గీతం భారత స్వతంత్ర సంగ్రామంలో సమరశంఖంగా పనిచేసింది. ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర చటర్జీ అగ్రగణ్యుడు ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాలలో, స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహా కవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి, ఉద్యమింపజేసిన సంఘటన, బంకించంద్రుడి విషయంలో లాగ మరొక దేశంలో, మరొక దేశ స్వాంతత్ర్యోద్యమంలో సంభవించలేదు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమం ఒక నిర్ణాయక ఫలసిద్ధి దిశగా చైతన్యవంతమవుతున్నప్పుడు వందేమాతరం గీతం దాని వేగాన్ని త్వరితం చేసింది. ఈయన 8 ఏప్రిల్ 1894 న స్వర్గస్తులైనారు. మన దేశం కోసం అహర్నిషలు కష్టపడి మనకు స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలనికోరారు.

# ప్రతి కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పించండి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 27:
జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్రారెడ్డిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో ఉపాధి హామీ పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్




డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకము క్రింద వివిధ రకాల పనులను గుర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు వంద శాతం పనులు కల్పించడంతోపాటు ప్రతి పేద కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకము క్రింద జిల్లాకు కేటాయించన పనిదినాల సంఖ్య 45 లక్షలకు గాను ఇప్పటివరకు 44 లక్షల పనిదినలు పూర్తి చేసినట్లు పిడి కలెక్టర్ కు నివేదించారు.ఉపాధి హామీ కింద అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ప్రాజెక్టు డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. పండ్ల తోటల పెంపకానికి సంబంధించి పనులు గుర్తించి ఎస్టిమేట్ ప్రతిపాదనలు సమర్పిస్తే పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని కలెక్టర్ వివరించారు. వర్షాలు కురిసి భూములు మెత్తగా ఉన్న నేపథ్యంలో ఫారం పాండ్స్ నిర్మాణాలతో పాటు మినీ అమృత్ సరోవర్ల నిర్మాణాలకు రైతులను ప్రోత్సహించాలన్నారు. పండ్ల తోటల పెంపకం కింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

# నంద్యాల ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం.

**-న్యాయశాఖమరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:
రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తొలి అడుగు వేశారని న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమం శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుగా ఎన్ఎండి ఫరూక్ ని నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ పార్టీ నాయకులు ప్రభుత్వ




అధికారులు అందరూ కలిసి ఫరూక్ కి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సీఎంగా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఆచరణలో పెట్టడం చాలా సంతోషకరమైన విషయం అని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ప్రజాసంక్షేమం కోసం రంగంలోకి దిగడం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైందన్నారు. నంద్యాల ప్రజలకు తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన వారిచ్చిన హామీలను మెగా డీఎస్సీ 16,347 టీచర్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. చదువుకున్న యువత ఈ ఎన్నికల్లో టీడీపీ వైపు నిలబడ్డారని, వారి నమ్మకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టారన్నారు. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశారన్నారు. ఇప్పుడు ఇస్తున్న 3 వేల పింఛనును 4 వేలకు పెంచారన్నారు వచ్చే నెల నుంచి దివ్యాంగులకు 6 వేలు, వృద్ధులు, వితంతువులకు 4 వేల పింఛను అందుతుందన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా మూసివేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి ఓపెన్ చేసేలా చంద్రబాబు ముందడుగులు వేస్తున్నారని యువతకు ప్రాధాన్యతనిస్తూ.. వారిలో ఉన్న నైపుణ్యాలను తెలుసుకునేందుకు నైపుణ్య గణన(స్కిల్ సెన్సస్) చేయనున్నారని, అందుకు స్కిల్ సెన్సస్ పెట్టి బాటలు వేశారన్నారు. ఈ సర్వే ద్వారా యువతకు ఎలాంటి ఉద్యోగాలు కావాలి అనేది తెలుసుకుని అందుకు అనుగుణంగా ఉపాధి కల్పన చేస్తారని చెప్పారు. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం నారా చంద్రబాబు యువతకు, పింఛనుదారులకు, నిరుపేదలకు పెద్దపీట వేశారని, రాబోయే రోజుల్లో తప్పకుండా అన్ని హామీలు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి ముఖ్య నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హొటళ్లు, రెస్టారెంట్లను పరిశుభ్రంగా ఉంచుకోండి

**-నాణ్యమైన సరుకులతో ఆహార పదార్థాలను తయారు చేయండి.**

**-జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 27:
ప్రజల ఆరోగ్య దృష్ట్యా వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని హొటళ్లు, రెస్టారెంట్లు ఇతర తినుబండారాల విక్రయశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వంట గదుల్లో క్రిమి కీటకాదులు ప్రవేశించకుండా నియంత్రణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తయారుచేసిన ఆహార పదార్థాలను ఓపెన్ గా ఉంచకుండా మూతలను కప్పి ఉంచాలన్నారు. శాఖాహార, మాంసాహార ఆహార పదార్థాల తయారీలో నాసిరికం ముడి సరుకులు, కృత్రిమ రసాయన రంగులు, టెస్టింగ్ సాల్ట్ తదితర పదార్థాలు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన, మేలు రకమైన ముడి సరుకులను ఆహార పదార్థాల తయారీకి వినియోగించాలని ఆయన సూచించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలు ఫ్రిడ్జ్ లో నిల్వ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సురక్షిత మంచినీటితో పాటు వేడి వేడిగా ఉన్న ఆహార పదార్థాలను సప్లై చేయాలని సూచించారు. హొటళు ,, రెస్టారెంట్లో పనిచేసే సిబ్బందికి హెడ్ క్యాప్స్, యూనిఫామ్స్ తప్పక ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హొటళ్లు, రెస్టారెంట్ల ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఫుడ్ లైసెన్స్ కౌంటర్ నందు వినియోగదారులందరికీ కనపడేలా ప్రదర్శించాలన్నారు. లైసెన్స్ లేని ఎడల %ఖీూూ× చాఔ% 2006 చట్టం ప్రకారము చర్యలు తీసుకోబడునని జెసి తెలిపారు. ఆహార పదార్థాలు కుళ్ళిన, చెడిపోయిన, వాసన కలిగిన నిబంధనలు పాటించని హొటళ్లు, రెస్టారెంట్ల వివరాలను జిల్లా ఆహార బద్రత కార్యాలయం, డోర్ నెం.28-14-66, రైల్వే స్టేషన్ రోడ్, 25వ వార్డు సచివాలయం దగర, నూనేపల్లి, నంద్యాల జిల్లా వారికీ లిఖిత పూర్వకముగా పిర్యాదు చేసినా లేదా 9441439787, 9441114429, 9494937578 కాల్ చేసినా చట్ట పరంగా సంబంధిత సంస్థలు, వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చిరుత సంచారం పై అప్రమత్తంగా ఉండండి.





**ఆంధ్ర ప్రగతి మహానందిజూన్ 27:**
మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐఎఫ్ఎస్ అధికారి మిశ్రా గురువారం మహానందిలో పేర్కొన్నారు. గత కొన్ని రోజుల నుంచి మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాల్లో చిరుత సంచారం పై మొదట మహానందిలోని అటవీ శాఖ పర్యావరణ కేంద్రంలో స్థానిక ఫారెస్ట్ శాఖ సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని చిరుత సంచారం జరుగుతుందన్న గోశాల, ఆలయ మాడవీధులు విద్యుత్ కార్యాలయ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డికి కొన్ని సూచనలు చేశారు. మొదట గోశాలను ప్రస్తుతం ఉన్న అటవీ సమీప ప్రాంతం నుండి ఇతర చోటికి తరలించాలని సూచించడంతోపాటు ఆలయ డంపు యార్డును కూడా ఆలయ సమీపంలో నుండి తొలగించాలని తెలియజేశారు. గోశాల దగ్గరగా ఉన్న కారణం చేత మరియు డంపు యార్డ్ వద్ద కుక్కలు పందులు మనము వేసిన పదార్థాలను బయటికి తీసుకు రావడంతో పాటు అక్కడ స్థానిక జంతువుల సంచారం ఉండడంవల్ల చిరుత తరచూ మహానంది క్షేత్ర పరిసరాల్లోకి వస్తుందని కన్జర్వేటర్ పేర్కొన్నారు. తాత్కాలికంగా గోశాల మరియు మాడ వీధుల గుండా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేస్తే కొంతవరకు చిరుత నుండి మనం రక్షణ పొందవచ్చు అన్నారు. రాత్రి 9 లేదా 9: 30 తరువాత ఆలయ వెనుక భాగాన్ని మూసివేయాలని భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో నిద్రించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధించాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తే సంచారం తగ్గుతుంది అన్నారు. మహానంది బోయిలకుంట్ల మెట్ట రహదారిని శ్రీశైలంలో మాదిరి రాత్రి పది గంటల నుంచి మూచివేయాలని సూచించారు. దీనిపై ఈవో మాట్లాడుతూ గతంలో ఈ దారి నందు దొంగలు కొడుతున్నారు అంటూ పోలీసులు మూసివేస్తే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని కన్జర్వేటర్కు వివరించారు. గోశాల మార్చాలంటే దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు ఉండాలని తెలిపారు.. ఈ విషయాలన్నీ దేవాదాయ కమిషనర్ కు తెలియజేసి మార్పులు చేర్పులు చేపడుతామని కన్జర్వేటర్ మిశ్రాకు విన్నవించారు. పచ్చర్ల సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహానంది మరియు పచ్చర్ల ప్రాంతాల్లో బోనులు ఏర్పాటు చేసి చిరుతను బంధించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కన్జర్వేటర్ మీడియాతో పేర్కొన్నారు. ఇతర అటవీ ప్రాంతాల నుండి బంధించి తెచ్చిన చిరుతలను మహానంది అటవీ ప్రాంతంలో వదిలారు అనే ఆరోపణలు ఉన్నాయి కదా అవే దాడి చేస్తున్నాయా అన్న ప్రశ్నకు సమాధానం గా ఎక్కడో సుదూర ప్రాంతంలో 100 కిలోమీటర్ల దూరంలో ఎక్కడో ఒకటి అర వదిలి ఉండవచ్చని అవి ఇక్కడికి వచ్చి దాడులు చేస్తాయని భావించడం లేదని కన్సర్వేటర్ మిశ్రా మీడియా అడిగిన ప్రశ్నకు తెలియజేశారు. ఇలాంటి వాటిపై కూడా నిపుణులతో చర్చించి వారి సలహా సూచనల మేరకు చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఎల్లవేళలా సిబ్బంది అందుబాటులో ఉంటారని కొంత సిబ్బంది సమస్య కూడా ఉందని 5, వేల ఎకరాలు పర్యవేక్షించడానికి సిబ్బంది ఒక్కరే ఉంటున్నారని కొన్ని సమస్యలు సవాళ్లను సిబ్బంది ఎదుర్కొనుచున్నారని మిశ్రా మీడియాకు వివరించారు. అనంతరం ఆలయ ఈవో కన్సర్వేటర్ మిశ్రా మరియు డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ను సన్మానించి ఆలయ ప్రసాదం అందజేశారు ఆయన వెంట డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, రేంజర్ దినేష్ కుమార్ రెడ్డి డిఆర్ఓ నాగేంద్ర, హైమావతి, ఆలయ ఏఈఓ మధు ఆలయ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజీ లక్ష్యాన్ని చేధించండి.

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 27:
ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ కింద అర్హులైన స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు డిఆర్డిఏ, సెర్ఫ్ అధికారులను ఆదేశించారు.

గురువారం ఆయన ఛాంబర్లో డిఆర్డిఏ, సెర్ఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి డిపిఎం, ఏరియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ కింద ఈ ఆర్థిక సంవత్సరం 22,317 స్వయం సహాయక సంఘాలకు 1370 కోట్ల రుణాల మంజూరు లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కృషి చేయాలని డిఆర్డిఏ, సెర్ఫ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో నెలవారీ లక్ష్యంగా నిర్దేశించుకుని ఆమేరకు వృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు వ్యక్తిగత రుణాలు ఇప్పించేందుకు కూడా ప్రభుత్వం 90.36 కోట్ల రూపాయలు లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు జిల్లాలోని 6,450 మందికి వ్యక్తిగత రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యులు నెలవారి జమ చేసుకున్న పొదుపును బ్యాంకుల్లో అలాగే ఉంచకుండా అంతర్గత అప్పులు తీసుకునే సౌకర్యం కలిగించాలన్నారు. జిల్లాలో దాదాపుగా 254 కోట్ల రూపాయలు బ్యాంకులలో వృధాగా ఉందని ఈ మొత్తాన్ని అంతర్గత అప్పులు ఇచ్చుకునే విధంగా సంబంధిత సీసీలు, ఏపీఎంలు, ఏరియా కోఆర్డినేటర్లు బాధ్యత తీసుకొని వ్యక్తిగత రుణాలు ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. తీసుకున్న రుణాలు వారి జీవనోపాదులు చేసుకునేటట్లుగా ప్రోత్సహించాలన్నారు. శ్రీనిధి, ఉన్నతి పథకాల ద్వారా తీసుకున్న రుణాలను 100 శాతం రికవరీ అయ్యేటట్లుగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

# అదనపు ఎస్ ఎస్ ట్యాంక్ ఫీజుబులిటీని పరిశీలించండి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 27:
నంద్యాల పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం గుర్తించినా అదనపు ఎస్ ఎస్ ట్యాంక్ ఫీజుబులిటీని పరిశీలించి నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో అమృత్ స్కీం, డయేరియా నియంత్రణపై మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా అదనపు ఎస్ ఎస్ ట్యాంక్ నిర్మాణం కోసం గుర్తించిన150 ఎకరాల స్థల ఫీజుబులిటీని క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు అందజేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గోరుకల్లు నుండి అప్ కమింగ్ స్కీంల ద్వారా డ్రా చేసుకునే నీటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా కోసం స్పెషల్ కాంపోనెంట్ కింద మంజూరైన పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అమృత్ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుంటూ పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డయేరియా నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వచ్చేనెల 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.జులై ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుండి పెన్షనర్ల ఇంటి వద్దే గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అదే రోజు పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఒక్కొక్క ఉద్యోగి 50 గృహాలు చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. అదనంగా ఉద్యోగులు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎమ్మెల్యే భూమ అఖిల ప్రియ ని ఘనంగా సన్మానించిన పీ ఎం డి ఉస్మాన్.

ఆంధ్రప్రగతి శిరివెళ్ల జూన్ 27:
మండల కేంద్రము లోని 104 వ ఎన్నికల బూత్ టీడిపి నేత మర్కస్ మసీదు ప్రెసిడెంట్ విశ్రాంత ప్రాధానో పాధ్యయులు పే ఎం డి ఉస్మాన్ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ని ఘనంగా సన్మానించారు.ఆళ్లగడ్డ అసెంబ్లీ ఎంఎల్ఏ గా ఘన విజయం సాధించడంతో పి ఎం డి ఉస్మాన్ భూమా అఖిలప్రియ ని మొదటి సారిగా మర్యాద పూర్వకంగా కలసి పట్టు శాలువా కప్పి పూలమాల వేసి ఘన సన్మానం చేశారు.జామియ మశీదు ప్రెసిడెంట్ రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎల్ ఎల్ బి, పీ ఎం డి ఉస్మాన్ భాష మరియు అ బూత్ లోని టిడిపి యువ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళి ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియను సన్మానించడం జరిగింది.దివంగత ప్రజా ప్రతినిధులు అయినటువంటి భూమా నాగిరెడ్డి భూమా శోభ నాగిరెడ్డి హయాం నుండి నేటి వరకు పిఎండి ఉస్మాన్ భూమా కుటుంబానికి విధేయుడిగా అభిమానిగా పార్టీ నాయకునిగా కొనసాగుతూ వారి విజయానికి ఎనలేని కృషి చేశారని 104వ బూత్ లోని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎం డి వసీం అక్రం,ముళ్ల మహ్మద్ హుసేన్, ముజీబ్, ఇర్ఫాన్ భాదూర్, శుభాన్ జీ జాకిర్,ఆలిముద్ధిన్,ఇతర టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపీ కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్ల కన్ను..!

ఐదేళ్ల క్రితం వైసీపీ సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసింది. 2019 ధరలకు రెండు రెట్లు ధరలు పెంచడంతో వినియోగదారులు ఇతర మార్గాలను అన్వేషించారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం రవాణా అయ్యేది. అక్రమ రవాణా నిరోధంతో పాటు నాటుసారా తయారీని అరికట్టడానికి సెబ్ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇవేమి ప్రభుత్వం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఫలితంగా మద్యం ధరల్ని కొంత తగ్గించారు. అయితే నాణ్యత విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది.
2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం ద్వారా రాష్ట్రానికి మేలు జరిగింది. గతంలో మద్యం తయారీ దారులు, విక్రయదారులు, లీజుదారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దుకాణాలను తమ గుప్పెట్లో పెట్టుకునే వారు.
2019 నుంచి వీటికి అడ్డుకట్ట పడింది.
వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో లాభనష్టాలు రెండూ ఉన్నాయి. ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయించే విధానం చాలా కాలం క్రితమే ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉంది. ఢిల్లీలో ఇటీవల లిక్కర్ పాలసీ స్కామ్ రాకముందు వరకు సమర్ధవంతంగా ప్రభుత్వ దుకాణాల వ్యవస్థ నడిచేది.దీని వల్ల కల్తీ మద్యం, నాసిరకం విక్రయాలకు అవకాశం ఉండేది కాదు.
ఏపీలో కూడా ఈ తరహా దుకాణాలను ప్రవేశపెట్టిన మరో పద్ధతిలో అక్రమాలు జరిగాయి. పూర్తిగా నగదుతోనే మద్యం విక్రయించడం, కొన్ని బ్రాండ్లను మాత్రమే అనుమతించడం ద్వారా కావాల్సిన వారికి మాత్రమే మద్యం అమ్ముకునే అవకాశం కల్పించారు.
కొత్త మద్యం పాలసీ రూపకల్పన నేపథ్యంలో లిక్కర్ సిండికేట్ల ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవడానికి కారణమయ్యారనే నిందను మోయాల్సి రావచ్చు.
సాధారణంగా ఏ ఆహార ఉత్పత్తినైనా తయారీదారుడే స్వయంగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. కేవలం మద్యం తయారీకి మాత్రమే వారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. విక్రయాలను మాత్రమే ప్రభుత్వమే నిర్వహిస్తుంది.డిస్టిలరీలు తయారు చేసిన మద్యాన్ని బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా దుకాణాలకు సరఫరా చేసేవారు. ఉత్పాదక వ్యయం కంటే 100 నుంచి 200శాతం అదనంగా పన్నులు వేసి బ్రాండ్లను బట్టి నాణ్యత ఆధారంగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో గరిష్టంగా 8శాతం వరకు దుకాణాలకు కమిషన్‌గా వెళ్లేది. గతంలో 2019 వరకు వేలం పాట ద్వారా నిర్దిష్ట కాలపరిమితికి దుకాణాలను కేటాయించేవారు.
గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. 2018-19లో దాదాపు రూ.16వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ఐదేళ్లలో రూ.36వేల కోట్లకు చేరింది. ఇందులో ఉత్పాదక వ్యయం, కమిషన్లు పోగా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. అయితే డిస్టిలరీను గత ప్రభుత్వంలో పెద్దలు చేజిక్కించుకుని భారీగా లాభపడ్డారనే విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న రాజకీయ నాయకులు కూడా ఒత్తిళ్లను తట్టుకోలేక వ్యాపారాల నుంచి పక్కకు తప్పుకున్నారని ప్రచారం జరిగింది.2019 వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్ల స్థానంలో రకరకాల కొత్త ఉత్పత్తులు అమ్మకాలకు వచ్చాయి. జనం తాము కోరుకున్న మద్యాన్ని కాకుండా ప్రభుత్వం విక్రయించిన దానిని మాత్రమే కొనే పరిస్థితి కల్పించారు. వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమైంది. మద్యం ధరలు భారీగా పెరగడం, నాసిరకం బ్రాండ్లను విక్రయించడంతో ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది.
సాధారణంగా ఏ ఉత్పత్తినైనా ఎంత ధరకు విక్రయించాలనేది తయారీదారుడే నిర్ణయిస్తాడు. మద్యం మాత్రం ఏ బ్రాండ్ ఎంతకు అమ్మాలనేది ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ నిర్ణయిస్తుంది. దీని చట్టబద్ధతపై కూడా సందేహాలున్నాయి. మద్యం నాణ్యతను, రసాయినిక ప్రమాణాలను నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వ కమిటీలకు ఉండగా ధరలను కూడా వారే నిర్ణయించే పరిస్థితి చాలా కాలంగా ఉంది. మద్యం ఆదాయం ప్రభుత్వానికి వస్తుండటంతో దీనిని ప్రశ్నించిన వారు కూడా లేరు.
మద్యం విక్రయాలను గతంలో మాదిరి దుకాణాలకు అప్పగిస్తే దాంట్లో భారీగా అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. మద్యం దుకాణాలు- రాజకీయ నాయకులు- డిస్టిలరీలు కుమ్మక్కవుతాయి. దుకాణాలకు విక్రయాలతో వచ్చే 8శాతం కమిషన్‌లోనే షాపుల అద్దెలు, సిబ్బంది జీతాలు, ఎక్సైజ్ సిబ్బందికి మామూళ్లు చెల్లించాల్సి ఉంటుంది. ఏ మాత్రం లాభదాయకం కాకపోయినా మద్యం సిండికేట్లు దుకాణాలు కావాలని ఒత్తిళ్లు పెంచడం వెనుక పెద్ద దందా ఉంటుంది. డిస్టిలరీలు బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యంతో పాటు నేరుగా దుకాణాలకు సరఫరా చేస్తుంటాయి. మద్యాన్ని 20-30శాతం కల్తీ చేయడం ద్వారా లాభాలను పెంచుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాంతాల వారీగా మద్యం దుకాణాలను దక్కించుకునే వారు బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు పెంచుకుంటారు. ఇదంతా ఓ దోపిడీ చైన్‌గా మారుతుంది.
మద్యం రిటైల్ వ్యాపారంలో ప్రభుత్వం ఉండటం వల్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. అదే సమయంలో అన్ని బ్రాండ్లను అందుబాటులో ఉంచితే ఏ బ్రాండ్‌ను కొనుగోలు చేయాలనే విచక్షణ వినియోగదారుడికి లభిస్తుంది. ఫలితంగా నాణ్యత విషయంలో కూడా కంపెనీలు రాజీపడకుండా ఉంటాయి. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొన్ని బ్రాండ్ల లభ్యతే అధికంగా ఉంటుంది. బ్రాండ్లను ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారుడికి ఉండదు. గతంలో పాపులర్ బ్రాండ్ల విక్రయాలు ఎక్కువగా జరిగేవి. ప్రభుత్వ మద్యం దుకాణాలతో ఈ సమస్య పరిష్కారం కాకపోగా దుకాణాల ముందు క్యూలైన్లలో పడిగాపులు పడే పరిస్థితి కల్పించారు.
ప్రభుత్వానికి మద్యం నాణ్యతను నిర్ధారించడం, నాణ్యతా ప్రమాణాలను పాటించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉంటుంది. అయా డిస్టిలరీలు ఇచ్చే ఇథనాల్ ఫార్ములా ఆధారంగా వాటికి అనుమతులు, ధరలను నిర్ణయిస్తుంటాయి. గత కొన్నేళ్లుగా కమిటీల పేరుతో లిక్కర్ డిస్టిలరీలను లొంగదీసుకోవడంపైనే ప్రభుత్వాలు దృష్టి సారించాయి.
మద్యం తయారీ, నాణ్యత, కొత్త బ్రాండ్లకు అనుమతించే విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. దీంతో డిస్టిలరీలు ప్రభుత్వ పెద్దలు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. అన్ని బ్రాండ్లను అనుమతించి, కోరుకున్న బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ మద్యం సేవించే వారికి ఇస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయనే వాదన ఉంది.లిక్కర్ మార్ట్ల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ వ్యాపారాన్ని పెంచుకోవచ్చనే సూచనలు ఉన్నాయి.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల నిర్వహణ విధుల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది గతంలో మద్యం దుకాణాల్లో పనిచేసిన వారు కావడంతో ఐదేళ్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రధాన బ్రాండ్లను పక్కదారి పట్టించడం, డిమాండ్‌ను బట్టి బార్ అండ్ రెస్టారెంట్లకు తరలించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.
మద్యం దుకాణాల్లో జవాబుదారీతనంతో కూడిన ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. విక్రయాలకు డిజిటల్ చెల్లింపులు, గోడౌన్ల నుంచి తరలించే సమయంలో ట్రాకింగ్, సీసీ కెమెరాలఏర్పాటు ద్వారా సమర్ధవంతంగా ప్రభుత్వం మద్యం దుకాణాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.